ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51

మంగళవారం 30-6-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు : 8 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు
గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు చాలా ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

సాంకేతిక సమ్మతి రాగానే వంశధార ప్రాజెక్టు పని ప్రారంభం

శాసనసభలో మంత్రి ఏ. సి. ప్రకటన: నీరడి బరాజ్ పనులపై వివరణ



రాష్ట్రీయ భయశాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నర్ శ్రీ తానుపిళ్లై ప్రసంగిస్తున్నప్పటి చిత్రం. పరిషత్తు శాసనసభ సభాపతులిద్దరు ప్రక్కన ఆసీనులై వున్నారు.

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 29: కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘంవారి సాంకేతిక ఆమోదం పొందితగిన నిధులు లభించగానే వంశధార ప్రాజక్టు పని ప్రారంభించగలమని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో శ్రీమావిలాల గోపాలకృష్ణయ్యకు తెలియజేశారు.

అయన ఇంకా ఇట్లా అన్నారు:

"1962 అంధ్ర-ఒరిస్సా నవ్వందం నీటిపంపిణీకి సంబంధించినది. ఇక నీరడి బరాజ్ పనులు ఇలా విభజించబడినాయి: 1. ఆనుదాలవలన, నీరడి, ఈ రెండుచోట్ల శాశ్వత, తాత్కాలిక గృహాలు నిర్మించడం పూర్తయింది. 2. ప్రత్యేక మరమ్మతులు జరిగాయి. 3. బరాజ్ స్థలానికి 45 వ మైలు నుంచి అప్రోచ్ రోడ్డు నిర్మించబడింది."

"నీరడిపద్ద వంతెనపై ఎల్-డైవర్షన్ వంతెన నిర్మాణానికోసం పునాదివని ప్రారంభమైనది. 280 బావులకు 26 త్రవ్వబడినవి. మిగిలినవని సాగుతోంది. బరాజ్ నుంచి కుడికట్టున హైలెవెల్ కాలువ విషయం పరిశీలనలో వున్నది."

"1962 నవ్వందంలోని అంశాలు: వరదగట్టు ఎమూవా, డ్రెయినేజి తూములు ఏర్పాట్లు న్యూలంగా అంగీకారంపొందినవి. ఒరిస్సావైపుకు ఒక పెద్దతూమును ఆంధ్ర ప్రభుత్వం నిర్మిస్తుంది. అయితే కట్టు ప్రతిపదికంగా బరాజ్ నిర్మాణఖర్చులో కొంతభరిస్తే, ఒరిస్సా ప్రభుత్వానికి బరాజ్ ఎడమవైపు వరదగట్టువై ఒక న్యూయిస్‌ను తెరవడానికి ఆంధ్రప్రభుత్వం అనుమతిస్తుంది. ఆధారంగా ఒరిస్సావైపున కొన్నిప్రాంతాలు సాగవుతాయి. ఉభయరాష్ట్రాలలో ప్రస్తుతం సాగలోవున్న ప్రాంతాలకు ప్రభుత్వస్థానం ఇచ్చారు. వంశధార జలాలను వెనకటి నిర్ణయాలకు లోబడి [illegible]

వంశధార ప్రాజెక్టు ప్రారంభించడంలో [illegible] పొలం గన్నయ్య: నవ్వందం అవశ్యకతలు ఏమిటి?

మంత్రి: రెండురాష్ట్రాలమధ్య విభేదాల మూలంగా పని మొదలుపెట్టలేదు. క్రొత్త నవ్వందం చేసుకొని తగాదా త్రెంపుకోవాలని భావించినందువలనే 1962 నవ్వందం కుదిరింది.

తెన్నేటి విశ్వనాథం: నదీజలాలు సమానంగా పంపిణీ చేసుకోవాలన్నప్పుడు అనకట్ట నిర్మాణం ఖర్చుకూడా అలాగే భరించవచ్చా?

మంత్రి: రెండు రాష్ట్రాలలో అభివృద్ధి అయకట్టు ప్రాతిపదికగా ఖర్చు భరిస్తారు.

వి. విశ్వేశ్వరరావు: సారుగు రాష్ట్రాలలో తగాదాల మూలంగా మన ప్రాజక్టులు చాలా నిలిచిపోయాయి. ఇటీవలే గదా, మైసూరు తుంగభద్ర ప్రాజక్టునుంచి నీటిసవ్వలిని తగ్గించినట్లు వార్త వచ్చింది!

మంత్రి: నీటిని తగ్గించలేదు. నవ్వందం కుదిరింది, జలాల కేటాయింపు జరిగింది.

వంశధార నీటిని ఎంతయినా సమం నినియోగించుకోవచ్చు. సాగు అవసరాలకు నీటిలోప అంటూ ఏమీవుండదు. జల విద్యుచ్ఛక్తిసంఘ అమోదం వచ్చేలోగా ప్రాజక్టు తాలూకు ప్రాథమిక పనులు సాగుతున్నాయి.

అనుతోష్‌ముఖర్జీ స్టాంపు విడుదల

కలకత్తా, జూన్ 29: కీ. శే. సర్ అనుతోష్‌ముఖర్జీ స్టాంపు అయన శతజయంతి సందర్భంగా నేడు విడుదల చేయబడింది. స్టాంపువిలువ 15 పైసలు.

బకింగ్‌హాం కాలువ అభివృద్ధికి కృషి

శాసనసభలో ఏ. సి. వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 29: బకింగ్‌హాం కాలువను వెడల్పుచేసి ఇంకా లోతుగా త్రవ్వించేందుకుగాను రెండు డ్రెడ్జర్లను రు. 10 లక్షలకు కొనుగోలు చేయదలచినట్లు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో శ్రీ ఇ. అయ్యపురెడ్డి (కాం) ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. బలమార్గ రవాణా వృద్ధి చేసేందుకు కేటాయించబడిన రు. 10 లక్షలు ఈ రూపంగా ఖర్చు చేయదలచామన్నారు.

పోలిశెట్టి "డాం" మీదుగా శ్రీశైలం ప్రాజక్టునుంచి సముద్రానికి కలిపే కాల్వ నిర్మాణం తలంపులేదని, శ్రీశైలం "డాం" మంచి జలమార్గరవాణామిత్తం కాల్వల త్రవ్వకం ప్రతిపాదనలుకూడా లేవని తెలిపారు. శ్రీ కె. బాబూరావుకు జవాబిస్తూ పోలవరం తాలూకా జీడిపూడిపద్ద జిల్లేరుపై రిజర్వాయరు నిర్మాణం జరగాలంటే రు 45.57 లక్షలవుతుందని, 3041 ఎకరాలు సాగవుతాయని, కాని ఇప్పుడు ఆ ప్రతిపాదన లేదని చెప్పారు.

గృహపతి కల్పించని పోలీసులకు భవనాలు నిర్మించాలంటే రు 182228000 ఖర్చవుతుందని, కేంద్రం కొంత సహాయం చేసిందని హోంమంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ చెప్పారు.

జిల్లా గెజిటర్ల వ్యవస్థ పునర్నిర్మాణం జరుగుతోందని వీటిని వెలువరించడంలో ఇక ఆలస్యం వుండదని రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి శ్రీ ఎన్. వెంకట్రామిరెడ్డికి తెలిపారు. 1962-63 లో జిల్లా గెజిటర్ల సంపాదకుడు గావించిన కృషిని వివరించారు. తహశీల్దారు ఉద్యోగాలకు గెజిటెడ్ హోదా ఇచ్చిన పశ్చిమ గోదావరిలో 9 మందిని నియమించినట్లు రెవెన్యూమంత్రి తెలియజేశారు. వారిజీతాలు 6 నెలలపాటు ఆ మధ్య నిలిపివేయడానికిగల కారణం అకౌంటెంట్ జనరల్‌కు-కలెక్టరుకుమధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరగడం, చివరకు వారి తాత్కాలిక నియామకాలు ధృవపరచబడడం అని చెప్పారు.

కూడేరు సమితి

అనంతపురం, జూన్ 29: కూడేరు సమితికి అధ్యక్షుడుగా శ్రీ తోడేటి రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఈశ్వరరెడ్డి ఎన్నికైనారు. (స్వ. వి.)

శాసనసభ సమావేశ కార్యక్రమం

సభాపతి ప్రకటన

('ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 29: ప్రస్తుత శాసనసభ సమావేశాలకు సలహాసంఘం ఈ దిగువ కార్యక్రమాన్ని నిర్ణయించింది సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

జూన్ 29: ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల బిల్లుపై చర్చ, ప్రాంతీయ సంఘానికి ఉద్యోగులు.

జూలై 30, జూలై 1, 2: గవర్నరు ప్రసంగంపై చర్చ.

జూలై 3: గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి జవాబు, పబ్లిక్ రైట్ బిల్లు మున్నగు కొన్నిబిల్లుల పరిశీలన.

జూలై 4: ఆసీసు పనులకు ఇంగ్లీషును కొనసాగించే బిల్లుపై పరిశీలన.

జూలై 6 నుండి జూలై 11 వరకు: ప్రాంతీయ సంఘం నివేదించిన విధంగా పురపాలక సంఘాల బిల్లుపై చర్చ.

జూలై 12: అనధికార వ్యవహారాలు.

జూలై 13: కౌలుదారీబిల్లు, తదితర బిల్లుల పరిశీలన.

జూలై 14: మరికొన్ని చిన్నబిల్లుల పరిశీలన.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం శాసనసభ జూలై 14 వ తేదీన వాయిదాపడవచ్చును.

సభ్యుని ప్రశ్నకు రెండేళ్ల తర్వాత వచ్చిన జవాబు

బాధ్యులపై చర్యకు హామీ! సభాపతి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 29: ఒకసభ్యుడు వేసిన సాధారణ ప్రశ్నకు జవాబు ఇవ్వటానికి రెండేళ్ళకుపైగా తీసుకున్నట్లు నేడు రాష్ట్ర శాసనసభలో బైటపడింది.

శ్రీ పి. ఓ. సత్యనారాయణరాజు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి "1962-63 లో కొత్త ఇరిగేషన్ బావుల త్రవ్వకానికి తర్జూలుజిల్లాకు కేటాయించాలనుకున్న మొత్తం రు. 10.42 లక్షలు" అని జవాబిచ్చారు. ఇది 1962-63 సంవత్సరానికి ఇంకా తేటాయింపు జరగవలసియున్న సమయానికి సంబంధించిన ప్రశ్న అని ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి, తదితరులు సభాపతి దృష్టికి తెచ్చారు. ఈ ప్రశ్నకు రెండేళ్ళ తర్వాత ఇప్పుడు 1964 లో అధికారరీత్యా జవాబు యిస్తున్నారని, ఇంత ఆలస్యానికి కారణమైన అధికారులపై ప్రభుత్వం చర్యతీసుకోవాలని శ్రీ నాగిరెడ్డి కోరారు.

పంజాబ్ పార్టీనాయకత్వం సమస్య: కామరాజ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 29: పంజాబు శాసనపక్షం నాయకుని విషయమై కాంగ్రెసు అధ్యక్షునివద్దకు ఎవరిని ఎన్నికచేసినది లేదు ఆ పక్షం లాంఛనంగా నాయకుని ఎన్నుకోవటానికి సమావేశం కావలసియుండు వారితే ప్రకటింపబడుతుందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నేడు తెలియజేశారు.

సర్దారు స్వరణ్‌సింగ్ దేవటి ఉపయం కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్‌తో సహా ఛండీఘర్‌కు బయలుదేరివెళ్ళారు. ఆయన శాసనపక్షం సమావేశంలో అధిష్ఠానవర్గం ఎన్నికచేసిన వ్యక్తి పేరు ప్రకటిస్తారు.

కాంగ్రెసు అధ్యక్షుడు సర్దారు స్వరణ్ సింగ్ గంటసేపు సంభాషించారు. నేటి సాయంత్రం ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకున్నతర్వాత, కొత్త పార్టీ నాయకుని పేరు నిర్ణయం చేయబడుతుందని శ్రీ కామరాజ్ తెల్పారు

పార్టీ నాయకత్వానికి పోటీఉంటుందా అని ఒక పత్రికావిలేఖరి ప్రశ్నించగా సమాధానమిస్తూ శ్రీకామరాజ్ అధిష్ఠానవర్గం ఎన్నికకు కట్టుబడి. అవ్యక్తినే ఏకగ్రీవంగా ఎన్నుకోవటానికి పంజాబు శాసనపక్షం అంగీకరించి ఉన్నదని, అనందర్భంలో పోటీ ప్రసక్తి ఎలా వస్తుందని అన్నారు.

జెట్ విమానవేగాన్ని పెంచే రియాక్టర్

ఈజిప్టు ఫ్యాక్టరీల ఉత్పత్తి

కైరో, జూన్ 29: జెట్ విమానాలను శబ్దవేగానికి 2½ రెట్ల వేగంతో ప్రయాణం చేయించే రియాక్టర్‌ను ఈజిప్టు ఫ్యాక్టరీలు ఉత్పత్తి చేశాయని 'అల్ అహ్రామ్' వేదుకు వ్రాసింది.

ఈ కొత్తరియాక్టర్ 'అద్భుతమైన వది' అని వర్ణిస్తూ ఈ వార్తాపత్రిక భారత్ టనికో అనక్తి చూపించనికూడా వ్రాసింది.

జపాన్‌లో కుంభవృష్టి! 11 గురి మృతి

టోక్యో, జూన్ 28: గత రెండురోజులుగా సత్రిను జపాన్‌లో కురిపిన కుంభవృష్టికి 11 మంది మరణించారు. ఇంకో యిద్దరు గల్లంతు అయినారు.

'కాశ్మీర్ భారత్ అంతర్భాగం; ఈ విధానం ఎన్నటికీ మారదు'

—చాగ్లా స్పష్టీకరణ

శ్రీనగర్, జూన్ 29: భారతదేశంలో కాశ్మీర్ అంతర్భాగమనే ప్రాతిపదిక విధానంలో, శైలిలో ఎట్టి మార్పుగాని ఉండదని [illegible] శ్రీ చాగ్లా నేడు ఇచ్చట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

[illegible] ప్రతిపదికి వైఖరిని పాకిస్తాన్ అర్థం చేసుకుంటే, పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాన్ని నిర్మాణం చేసుకోవడం లేశిక అవుతుందనుగూడా అయన విశదచేశారు.

"పాకిస్తాన్ విధానాలు. వైఖరులు ఏ విధంగా వున్నా, అవి ఏమైనా కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగంగా వుంది; ముందుగూడా అట్లాగే వుంటుంది" అన్నారు.

ఢిల్లీకి బయలుదేరుతు శ్రీ చాగ్లా పత్రికా విలేఖరులతో ఈ గొస్మి జరిపారు. ఈ సందర్భంలో ఆయన స్వతంత్ర కాశ్మీర్ వాదాన్ని ఖండించారు.

కాశ్మీర్ స్వతంత్రరాజ్యంగా వుండాలంటున్నవారికి, వారు ఏమి మాట్లాడుతున్నారో వారే తెలియనిస్థితిలో వున్నారని అనవలసి వుంది అని శ్రీ చాగ్లా విశదంచేశారు.

స్వతంత్ర కాశ్మీర్ దాని కాళ్ళమీద అది నిల్వలేదు. అది భారత - పాకిస్తాన్‌లమధ్య నిత్యమైన కీచులాటలకు కారణంగూడా అవుతుంది. అంతేగాక అగ్రరాజ్యాల తగాదాల్లో ఇది పడిపోయే అవకాశంగూడా వుంది అన్నారు.

జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రాలలో సౌదికీ ప్రభుత్వం చేస్తున్నపనులను శ్రీ చాగ్లా అభినందించారు.

"నేను కలుసుకున్న అందరు సాదిక్ ప్రభుత్వాన్ని మెచ్చుకున్నారు. ఈ కొత్త ప్రభుత్వాన్ని అంతా బలపరుస్తున్నారా? అన్నారు.

పూర్వం ఈ రాష్ట్రం కొంతవరకు వాక్స్వాతంత్ర్యాన్ని, అభిప్రాయ వ్యక్తీకరణ స్వాతంత్ర్యాన్ని అరికట్టడంలాంటి వుండేదని. ఇప్పుడు అధికారంలోవున్న ప్రభుత్వం తనకు వ్యతిరేక ప్రచారం చేసేవారినిగూడా ఏమీచేయక గొప్ప విశేషాన్ని ప్రదర్శిస్తున్నదని శ్రీ చాగ్లా అన్నారు.

బాండుంగ్ పద్ధతి ఆఫ్రేషియా సభ

బర్మా ఔదాసీన్యం

సింగపూర్, జూన్ 29: బాండుంగ్ పద్ధతి ఆఫ్రేషియా మహాసభ వ్యవహారంపట్ల బర్మా అంతచురుగ్గా వ్యవహరించడంలేదు. ఉదాసీనంగా వుంటుంది.

బర్మా ఈ వైఖరి చైనాకు గేబ్బగా పరిశీలకులు భావిస్తున్నారు.

మొన్న ఏప్రిల్‌లో జకార్తాలో జరిగిన సన్నాహసభకు బర్మా వెళ్లలేదు. చైనా రష్యా తగాదాలు ఈసభలో రాకూడదని, అట్లాగే భారత్ చైనా వరిహద్దు తగాదాగూడా ఈ సభలో ప్రస్తావించ బడరాదని బర్మావారు అంటున్నట్లు తులుస్తున్నది.

మోపాడు రిజర్వాయరు ఆయకట్టు వివరాలు

పబ్లిక్ వర్క్సుమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 28: నెల్లూరు జిల్లా కలిగిరి తాలూకా మోపాడు రిజర్వాయరు క్రింద ఆయకట్టు 12500 ఎకరాలుగా మొదట నిర్ణయించబడింది పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి తెలియజేశారు. చరిత్రలోనికి తేలిందు 1934 సెప్టెంబరులో ఆయకట్టు 6419.45 ఎకరాలకు పరిమితం చేయబడిందన్నారు. అయకట్టు తగ్గించక పిల్లపేరు క్రింద వెల్లగొనివేద లభనునిరు ఈ రిజర్వాయరుకు సవ్వయి చేయబడుతోందని తెలుపన్నారు. పిల్లపేరుపైన ఆయకట్టు 4336 ఎకరాలు దిగువన 2084 ఎకరాలు అని వివరించారు. ఖచ్చితంగా సాగయ్యేది 10 నేల ఎకరాలని ఇంకా 2500 ఎకరాలు కలవవలసివుందని చెప్పారు.

శ్రీకాకుళంజిల్లా 'కర్లెమ్మ' గ్రామంవద్ద నిరడిబరజ్ కాల్వనీబ్బందికి ఇండ్లు నిర్మించబడినవని శ్రీ డి. గోవిందరాజులుకు తెలిపారు, భూములు పోగొట్టుకున్నవారికి పరిహారాలు ఇంకా చెల్లించలేదని, రెవెన్యూశాఖ వాటిని ఖాయపరచవలసి వున్నదని చెప్పారు.

మద్రాసు-హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ రైలు

మద్రాసు-హైదరాబాదు మధ్య సరాసరి ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టనందింగా రైల్వేశాఖను రష్యాప్రభుత్వం అర్థించిందని శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డికి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి తెలియజేశారు. 'లైన్ కెపాసిటీ వర్క్సు' పూరి కాగానే ఆ సంగతి ఆలోచిస్తామని రైల్వేబోర్డు సమాధానమిచ్చినట్లు చెల్లడించారు.

1962 లో వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ల ఉద్యోగాలను 377 మంది బి. వి. ఎస్. పి. విద్యార్థులను పరీక్షించినట్లు 338 మందిని ఎన్నిక చేసినట్లు వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డి శ్రీ కె. సత్యారెడ్డికి చెప్పారు. వీరిలో 325 మంది చేరారని వివరించారు.

మైసూరుకు ఆంధ్ర బియ్యం, గోధుమలు

బెంగుళూరు, జూన్ 29: మైసూరు రాష్ట్రానికి 10 వేలటన్నుల బియ్యం. 20 వేల టన్నుల గోధుమలను కేంద్రప్రభుత్వము కేటాయిస్తున్నదనీ, ఇలా కేటాయించే బియ్యం, గోధుమలు ఆంధ్రప్రదేశ్‌నుండి సరఫరా చేయబడుతవని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, రెవెన్యూమంత్రి శ్రీ కృష్ణప్పగారు చెప్పారు.

మొన్న ఢిల్లీ నుండి రాగానే పత్రికలవారితో మాట్లాడుతూ మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్‌లనుండి మైసూరుకు కాయధాన్యములు సరఫరా చేయబడుతవని వారు చెప్పారు. (స్వ. వి.)

న్యాసాలాండు

న్యూఢిల్లీ, జూన్ 28: న్యాసాలాండు స్వాతంత్ర్య దినోత్సవాలకు భారత ప్రతినిధులుగా న్యాయమంత్రి శ్రీ సేన్, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్‌లు వెడతారు. ఈ ఉత్సవాలు జూలై 6 వ జరుగుతాయి.

శాసనసభలో కమ్యూనిస్టు మితవాదవర్గం ఏర్పాటు

శ్రీ పిల్లలమర్రి నాయకత్వం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 29: ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని కమ్యూనిస్టువర్గం రెండుగా చీలుతున్నది. పార్టీ అధికారవర్గం ఇట్టి నిర్ణయం తీసుకున్నది.

కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యులు (మితవాదులు) సమావేశమై పార్టీనాయకునిగా శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లును, ఉపనాయకులుగా శ్రీ వి. శ్రీ కృష్ణను, శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగారిని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా శ్రీ చేమకూర, పక్షనేతగా శ్రీ నంకా సత్యనారాయణను ఎంచారు.

వామపక్షానికి ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నాయకులుగా ఉన్నారు.

శాసనసభ కమ్యూనిస్టుపార్టీలో ఈ చీలిక వ్యవహారాన్నిగురించి పి. టి. ఐ ఇట్లా తెల్పుతున్నది.

శాసనసభలో కమ్యూనిస్టు - డెమొక్రాటిక్ ఫ్రంటు విడిపోయింది. ఇంకకుముందు ఈ ఫ్రంటుకు శ్రీ పి. సుందరయ్య నాయకులుగాను శ్రీ టి. నాగిరెడ్డి (వామపక్షం), శ్రీమతి ఆరుట్ల కమలాదేవి (మితవాదపక్షం) ఉపనాయకులుగాను వుంటున్నారు.

ఇప్పుడు మితవాదపక్షానికి నాయకులుగా ఎన్నుకోబడిన శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ-తమ పక్షాన 30 మంది సభ్యులున్నారని తెలియజేశారు.

ఈ మితవాద పక్షానికి తొడిన 30 మంది శాసనసభలో తమ్ము ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించవలసిందని, తరుకు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నాయకుడని ఒక ఉత్తరం వ్రాశారు.

శ్రీ నాగిరెడ్డిగూడా ఈ వ్యవహారంలో పత్రికా విలేఖరులతో గొస్మి పర్చారు. తమ పక్షాన 25 మంది సభ్యులు వున్నట్లు పేర్కొన్నారు.

శ్రీ సుందరయ్య నాయకుడుగాను, తాను ఉపనాయకుడుగాను గ్రూపు ఏర్పరచేస్తుందన్నారు.

దేశవాళీ ఓషధుల పరిశోధనకు పథకం

న్యూఢిల్లీ, జూన్ 29: దేశవాళీ ఓషధులను గూర్చి పరిశోధన సాగించడానికి రు 12 లక్షల ఖర్చుతో ఒక పథకం తయారు చేయబడింది. ఇప్పటి జరిగిన దేశీయ ఓషధీ సదస్సు ఈ పథకాన్ని ఆమోదించింది. అధునాతన వైద్యశాస్త్రంతో జరిగే సమావేశాలలో ఈ ఓషధుల పరిశోధన కొనసాగుతుంది.

ప్రధానమంత్రి ఆరోగ్యం

న్యూఢిల్లీ, జూన్ 29: ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి ఆరోగ్యస్థితి బాగా వున్నట్లు ఇన్నాళ్ళ అధికారరీత్యా తెలిసింది.

శ్రీ లాల్‌బహదూర్ శాంతిసేవకు ఇవ్వబడు నోబెల్ బహుమతి గ్రహీత అయిన తరువాత రాత్రి బాగా నిద్రపట్టిందనీ, తెల్లవారి బాగా ఉల్లాసంగా ఉన్నారనీ చెప్పారు.

ఇటీవలివారాలు రెండురోజులూ పూర్తి విశ్రాంతి తీసుకోవటం శ్రీ లాల్‌బహదూర్‌కు చాలా మేలుచేసింది నిన్నమధ్యాహ్నమే ఆయనకు కొంతసేపు లేపికూర్చుండి, కొంతసేపు పక్కమీద కూర్చోబెట్టారు. కొంచెంభోజనం కూడా భుజించారు. అయన కోలుకొంటున్న తీరు వైద్యులకు తృప్తికలిగించింది. అయినా ఇంకా బాగా విశ్రాంతి తీసుకోవటం అవసరమని వారు సలహా చెప్పారు.

నిన్న ప్రాద్దున రాష్ట్రపతి రాధాకృష్ణన్ శ్రీ లాల్‌బహదూర్ ఇంటికివెళ్లి ఆయనతో ఒక పావుగంటసేపు గడిపారు. శ్రీయుతులు జి. ఎల్ నందా టి. టి. కృష్ణమాచారి, సర్దార్ హుకమ్‌సింగ్, మరికొందరు సత్ కరన్‌సింగ్, జి. ఎం. సాదిక్, మొరార్జీదేశాయ్, జగ్జీవన్‌రామ్, అతుల్య ఘోష్, రామ సుభగ్‌సింగ్ ప్రభృతులుకూడా వెళ్లి చూశారు.

శ్రీ లాల్‌బహదూర్ కామరాజ్‌ప్రభృతుల సమావేశానికి వెళ్ళబోయేటప్పుడు ఇంకా తేలలేదు. అయన వెళ్ళగలుగుతారనే ఇంకా అనుకొంటున్నారు అని శ్రీ టి.టి. కృష్ణమాచారి విన్న ప్రాద్దున అన్నారు. ఆయన ప్రయాణం రద్దు చేయబడలేదు.

శ్రీ లాల్‌బహదూర్ ఆరోగ్యవార్త అమెరికాలోనూ, బ్రిటన్‌లోనూ కొంచెం కలవరం కలిగించింది. మొదట్లో గుండెజబ్బు అని తెలియటమే అందుకు కారణం. తర్వాత అదేమీ కాదనీ, కేవలం పని ఒత్తిడి, ఆలసట వల్ల కలిగిన జబ్బుమాత్రమేనని తెలియటంతో అందరికీ చాలా ఊరట కలిగింది.

శ్రీ లాల్‌బహదూర్ తేలు పత్రికలవారితో గొస్మి జరుపవలసివుంది. అది రద్దు చేయబడింది. ఆయన మళ్ళీ పరిపాలనా వ్యవహారాలు చూసేందుకు రెండురోజులు పడుతుందని కొంటున్నారు.

ఇన్నాళ్ళ ప్రధాని మామూలు ఆహారం తీసుకోగలిగారు. ప్రాద్దున పాలుతోపాటు పళ్ళరసం పుచ్చుకొన్నారు.

కీ॥ శే॥

రత్నకుమారి డేవిడ్

శ్రీ ఎం. డేవిడ్ బి. ఇ., దక్షిణరైల్వే (కన్‌స్ట్రక్షన్, జల్లారపేట) అసిస్టెంటు ఇంజనీరుగారి ధర్మపత్ని జల్లారపేటలో 26-6-64 తేదీన దైవసాన్నిధ్యము పొందెను.

ఆమెఆత్మకు భగవంతుడు శాంతినేకూర్చుగాక!

ఆమె మృతికై విచారించు,.....

భర్త, బిడ్డలు మరియు కుటుంబమిత్రులు

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి 1964 సం॥ జూన్ 30 మంగళవారం. మం॥ పంచమి సా. 2-45; శతభిషం రా. 11-42; వర్జ్యం ఉ. 6-3 ల 7-44 కు.

బ॥ షష్ఠి జూలై 1 బుధవారం బు॥ షష్ఠి స 2-55; పూర్వాభాద్ర రా. 12-21; వర్జ్యం ఉ. 6-17ల 7-54 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యుత్పియమిు తన మనంబునకగు ద
పారులకు నవి పేయకునిక
పరాయణము పరమధర్మవదములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి
మంగళవారం

అభినందనలు

రాష్ట్రశాసనసభ కాంగ్రెస్ పక్షంలో ద్వంద్వ ఆధిపత్యం తొలగిపోయింది; ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు పార్టీ నాయకుడుగా మొన్న 27 న ఏకగ్రీవంగా ఎన్నిక యినారు; ఈ ఎన్నికసభ్యులందరి సంపూర్ణ ఏకీభావంతో జరగడం ఎంతైనా హర్షించవలసిన విషయం. గత మూడునెలల్లో శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు పార్టీలో సాధించుకున్న బలానికి, విశ్వాసపాత్రతకు ఈ ఎన్నిక ఒక చిహ్నం. అంతేగాక రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్యగారు పార్టీ నాయకత్వానికి ముఖ్యమంత్రి పేరు ప్రతిపాదించడం కూడా సముచితం. ఏరాష్ట్రంలోనైనా, ఒకవైపు శాసనసభ పక్షం, మరొకవైపున పార్టీసంస్థ కలసి పనిచేయ గలిగినప్పుడే రాష్ట్ర పరిపాలనా వ్యవహారం పుష్టిగా, సంతృప్తికరంగా సాగుతుంది. ఇప్పుడు శ్రీ బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గానికి సంపూర్ణమైన అండదండలు ఏర్పడినట్లు ఈ ఎన్నికవల్ల రుజువు అవుతున్నది. దీని ఫలితంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవికి పరిపూర్ణ ప్రత్యంతిరిగేనిర్ధించినట్లయింది; ఒకరు నాయకుడు, మరొకరు ముఖ్యమంత్రిగా మూడునెలల క్రితం నిర్వడిన అసహజ పరిస్థితి తొలగిపోయింది. శ్రీ బ్రహ్మానంద రెడ్డి గారికి, వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టి సభ్యులకు ఇవే మా హృదయపూర్వక అభినందనలు.

పాక్ ధోరణి

భారత్ పాకిస్తాన్‌లమధ్య శాంతియుతమైన పరిస్థితిని, స్నేహసంబంధాలను ఏర్పాటు చెయ్యడం అవసరమనే విషయంలో ఎవరికి ఎటువంటి అభిప్రాయభేదమూ లేదు. అయితే ఈ సామరస్యాన్ని ఎట్లా సాధించడమనే విషయం దగ్గర మాత్రంకొన్ని తేడాలు రానచ్చు. ఇటువంటి తేడాలు, అభిప్రాయ భేదాలు తొలగించుకొని, ప్రధాన లక్ష్యమైన శాంతిని, స్నేహ భావాన్ని సాధించడంకోసం ఇటు భారతదేశం అటు పాకిస్తాన్ ప్రభుత్వం నాయకులు కూడా తీవ్రంగా కృషిచేయవలసివుంది.

భారత దేశానికి సంబంధించినంతవరకు ఈ కృషికి ఎటువంటి లోపము జరగడం లేదు. సూతన భారత ప్రధానమంత్రి తన ప్రకటనల మూలంగానే గాక, చేతల ద్వారా కూడా ఈ సామరస్య సాధనకు కావలసిన మనస్తత్వం ప్రదర్శిస్తున్నారు. అంతే గాక దేశంలోకూడా అందుకు అనుకూలమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. కాని పాకిస్తాన్ మాత్రం అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నది. భారత దేశం మీద విషకిమాలిన ఆరోపణలు చెయ్యడం, కాశ్మీర్‌లో యుద్ధ విరమణరేఖను బౌర్జన్యంగా అతిక్రమించడం మొదలైన ఉద్రిక్తతకు దారి తీసే కార్యక్రమాలకు తెగబడుతున్నది. ముఖ్యంగా సీ. కె. చెంగ్ బృందాన్ని లండన్ యాత్రకు పంపిన విషయమై పాక్ విదేశాంగమంత్రి చేసిన ఆరోపణకు అర్థం ఏమైనా ఉన్నదా?

పాకిస్తాన్ అధ్యక్షునితో ఉభయదేశాలకు సంబంధించిన సమస్యలపై లండన్‌లో మంతనాలు జరపడానికి భారతప్రధాని శ్రీ శాస్త్రి అంగీకరించారు. అవి సరిగ్గా ప్రారంభం కావాలంటే అందుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేట్లు ఒక్క భారత దేశమేగాక, పాకిస్తాన్ కూడా చూడవలసివున్నదికదా? కాని పాకిస్తాన్ అట్లా చేయడం లేదు. ఒత్తిడిపద్ధతులకు దిగుతున్నది. భారత్‌కు అమెరికా చేస్తున్న సైనికసహాయం విషయంలోనేమి, భారత్‌పై చైనా దండియాత్ర విషయంలోనేమి జగుప్సతో, పెడబుద్ధితో వ్యవహరిస్తున్నది. ఇటువంటిపద్ధతులే, విధానాలే ఇంతవరకు ఈ రెండు దేశాలకు సయోధ్యఏర్పడడానికి ప్రతిబంధకాలుగా వుంటూ వచ్చాయి. ఇంకా అదేవిధానాన్ని అనుసరించడంవల్ల లాభం ఏమిటి? ఉభయదేశాల మధ్య సయోధ్యను సాధించాలంటే, పూర్వం అనుసరించిన మార్గాలకన్నా భిన్నమైన మార్గాలను, సామరస్యపూర్వకమైన విధానాలను రెండు దేశాలు అనుసరించవలసి వున్నది. భారతదేశానికి సంబంధించినంతవరకు అటువంటి నూతనవిధానానికి పూర్వప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు. ఇప్పుడు శ్రీ శాస్త్రికూడా ఆ విధానాన్నే అనుసరించగలమని అన్నారు. పాకిస్తాన్ మాత్రమే వెనుకకు తీస్తున్నది. దీన్నిబట్టి చూస్తే పాకిస్తాన్‌కు ఈ నూతన ఉత్సాహంలో ఈ సమస్యలు ఎక్కడ పరిష్కారం అయిపోతాయోననే భయం వున్నట్లు కన్పిస్తుంది. ఈ సమస్యలు పరిష్కారం అయితే దేశంలో తమ నియంతృత్వం సాగదేమోనన్న విపరీతభావమేదో పాక్ నాయకులలో కల్గిందేమోనని అనుమానించవలసి వస్తున్నది. ఇందులో పాకిస్తాన్ నాయకులు ఏమనుకుంటారో మరి!

ప్రభుత్వమే స్టుడియో నిర్మించి అద్దెకివ్వాలి

వ్యక్తులకు అప్పులపై సినీనటుడు రామారావు వ్యాఖ్య: పరిశ్రమ తరలింపుపై విమర్శ

హైదరాబాద్, జూన్ 28: ఫిలిం స్టుడియోలు నిర్మించగల వారికి పడిలేకుండా ఐదులక్షల రూపాయలు అప్పు యిచ్చేబదులు రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా హైదరాబాద్‌లోనే పాతిక - ముప్పయిలక్షల రూపాయలు ఖర్చుపెట్టి సమగ్రమైన సాంకేతికాది సదుపాయాలుకల ఫిలిం స్టుడియో నిర్మించడం ఉత్తమమని ప్రసిద్ధ సినీనటుడు శ్రీ ఎన్. టి. రామారావు నేడిక్కడ సూచించారు.

ఇట్టి స్టూడియోను నిర్మాతలకు ప్రభుత్వమే అద్దెకు యివ్వదగునన్నారు.

తన గౌరవార్థం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ జరిపిన విందులో శ్రీ రామారావు మాట్లాడుతూ తానేమి, మద్రాసులో దనచేసివున్న ఇంకా అనేకమంది ఫిలిం కళాకారులేమి, నిర్మాతలేమి, దర్శకులేమి ఆంధ్రదేశంలో ఫిలిం పరిశ్రమ మూడు పూవులు, ఆరు కాయలుగా కాయాలని అభిలషిస్తున్నారన్నారు. మద్రాసులో తెలుగు కళాకారులు నెల్లినది జీవికకని గ్రహించవలసిందని కోరుతూ వారిని ఆంధ్రమాత బిడ్డలుగానే భావించవలసిందని కోరారు. వారిలో ఆంధ్రభక్తి కాని, అభిమానంకాని లేదని భావించవలదని అభ్యర్థించారు.

జీవికకు మద్రాసులోని ఫిలిం స్టుడియోలను సమ్ముకొనివున్నవారి గతి గురించికూడా ఆలోచించవలసిందని కోరుతూ హైదరాబాద్‌కు మద్రాసు స్టుడియోల బదలాయింపు ప్రస్తుత పరిస్థితులలో సాధ్యంకాదన్నారు.

ఈ వరకే బాగా చెవకజేసినవారు ముందుకు (హైదరాబాద్‌కు) పోవడం మంచిదేకాని, వందలాది హమూలు పనివారలకు అది ప్రాణసంకటమని వొక్కి చెప్పారు. అందుచేత ఈ సమస్యను మానవతాదృక్పథంతో పరిశీలించవలసిందని కోరుతున్నానన్నారు.

హైదరాబాద్‌లో ఏ నిర్మాత అయినా తను పటించాలని కోరితే అందుకు తాను తప్పక అంగీకరించగలనని, అంతేకాక వెంటనే ఓపికతో హైదరాబాద్‌లో వుండేందుకుకూడా తాను సిద్ధమేనన్నారు.

దాదాపు 60 లక్షల రూపాయలవ్యయంతో హైదరాబాద్‌లో 70 మిల్లిమీటర్ల చిత్రప్రదర్శన థియేటర్ ఒకటి, మామూలు సినీ థియేటర్ ఒకటి త్వరలో నిర్మించాలని తాను సంకల్పించినట్లు కూడా శ్రీ రామారావు చెప్పారు.

ఈ సమావేశానికి శ్రీ టి. వి. కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించారు. రామారావు స్వాగత [illegible] కార్యదర్శి శ్రీ ఆర్. బి. వి. శర్మ వందనసమర్పణతో కార్యక్రమం సమాప్తమైనది.

సింకియాంగుకు షాంఘైనుంచి జనం

చైనా ప్రభుత్వ చర్య

న్యూఢిల్లీ, జూన్ 29: సింకియాంగులో సంక్షోభం, అక్కడి ప్రజలు రష్యాకు తరలిపోతూ వుండటం చూసి చైనా షాంఘై నుంచి అక్కడికి విస్తారంగా యువజనాన్ని పంపుతున్నది.

ఇట్లా దాదాపు ఒక లక్షమందిని అక్కడ నివాసార్థం పంపుతున్నట్లు షాంఘై పత్రికలు ప్రచురించాయి. అప్పుడు కొంతమంది ప్రత్యేక రైళ్లలో వెళ్లారట. షాంఘై నుంచి సింకియాంగుకు 2000 మైళ్ల దూరం వుంటుంది.

సింగపూర్‌లో చైనా విశ్వవిద్యాలయ విద్యార్థుల అరెస్టు

సింగపూర్‌లోని నాన్యాంగ్ (చైనా) విశ్వవిద్యాలయంపై మొన్న ఉదయం రక్షకభటులు దాడిచేసి, పలువురు స్త్రీలు సహా 41 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. కమ్యూనిస్టు విద్రోహ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు వారిపై ఆరోపించారు.

చైనీయుని విమర్శపై సభాధ్యక్షుని నిష్క్రమణ

ఆఫ్రేషియా సమైక్యత అభివృద్ధి సంస్థలో

కైరో, జూన్ 28: ఆఫ్రేషియా సమైక్యతాభివృద్ధి సంస్థ తాలూకు శాశ్వత సెక్రటరియేట్ సమావేశం నేడు ఆకస్మికంగా ఆగిపోయింది. చైనాప్రతినిధి తనపై పిందా పూరితమైన విమర్శచేయుటతో సభాధ్యక్షుడు యస్ అధ్యక్షుడు సభనుండి నిష్క్రమించారు.

సెక్రటరియేట్‌లోని చైనా కార్యదర్శి శ్రీ యాంగ్ హూ ప్రారంభంలో సమైక్యతాభివృద్ధి సంస్థలో చైనీయుల ప్రవర్తన గూర్చి చర్చజరుగుతున్నప్పుడు ఈ అధ్యక్షతాలూకు ప్రధాన కార్యదర్శిని విమర్శించారు.

ఈ కోపతాపాలు చల్లారటానికిగాను సమావేశాన్ని నిరవధికంగా వాయిదావేశారు. చైనీయులు ప్రవర్తిస్తున్న తీరుపై అనేకులు ఘాటుగా విమర్శించారు.

బడిపిల్లలచే కంపెనీల నిర్వహణ

బర్మింగ్‌హాం, జూన్ 28: పశ్చిమ అట్లాంటిక్‌మండి ఇక్కడ బడిపిల్లలు చిన్నకంపెనీలను నడుపుతారు, వారు వాటికి పెట్టుబడిని సేరిస్తారు, అధికారులను ఎన్నుకుంటారు, సిబ్బందిని తయారుచేసి అమ్ముతారు.

వారానికి రెండుసార్లు ఈ భావి వ్యాపారులు వ్యాపార, పరిశ్రమరంగాలకు చెందిన పెద్దతరహాలను కలుసుకుని వారి సలహాలు తీసుకుంటారు. అప్పటి "యంగ్ ఎంటర్ ప్రైజెస్ కేంద్రం"లో వారు సంవత్సరాన్ను కలుసుకుంటారు, స్వయంగా చేసి చూపే సిద్ధాంతి వ్యాపారాన్ని తెలుసుకోవటానికి, సరకులు అమ్మకం ముఖ్యగు విషయాలపై స్వంతా నిర్ణయాలు తీసుకోవటానికి ఈ చర్య యువజనులకు సహాయకారిగా ఉంటుంది. అయితే వారిని లాభాలు తీసుకోనివ్వరు. లాభంవస్తే దానిని యంగ్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్‌కు చెల్లించాలి. ఈకంపెనీ అడబ్బునువిద్యాసంస్థకాలకు ఉపయోగిస్తుంది. (నా ఫెన్)

దక్షిణారొడీషియా సమస్య: భద్రతామండలికి నివేదన

సమితి సంఘంలో తీర్మానం ఆమోదం: బ్రిటన్ సహాయనిరాకరణ ధోరణి

సమితి కార్యాలయం, జూన్ 27: దక్షిణ రొడీషియా పరిస్థితిని భద్రతామండలికి ఉదరించాలని కోరుతున్న తీర్మానం నిన్న సమితి సర్వసభ్య సమావేశం తాలూకు పలనవ్యవహారాల ప్రత్యేక సంఘంలో ఆమోదింపబడింది. తీర్మానం ఈ సమస్యలో బ్రిటన్ సమితితో సహకరించనందుకు విచారాన్ని తెలియచేసింది.

ఈ తీర్మానంపై వోటింగ్ జరిగినది. దక్షిణ రొడీషియా ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలుగచేసుకునే అధికారం సమితికాని బ్రిటన్‌కు కాని లేదనే బ్రిటిష్ ప్రతిపత్తివాదానికి అనుగుణంగా బ్రిటిష్ ప్రతినిధి నిరసన వోటింగును బహిష్కరించింది.

అమెరికా, ఆస్ట్రేలియా, ఇటలీలు ఎటూ వోట చేయలేదు. సంఘంలోని మిగతా 23 మంది సభ్యులు తీర్మానానికి అనుకూలంగా వోటుచేశారు.

తీర్మానం ఈ సమస్యను తక్షణం భద్రతా మండలి పరిశీలనకు ఉదహరించింది. ముఖ్యంగా ఈ సమస్యపై బ్రిటిష్ సంప్రతులతో మాట్లాడి రావటానికి ఇటీవల లండన్ వెళ్ళిన ఉపసంఘం చేసిన నిర్ధారణలు, సిఫార్సులను తీర్మానం సభ్యులదృష్టికి తెచ్చింది.

తీర్మానాన్ని సమిష్టిగా ప్రతిపాదించిన రాజ్యాలు భారత్, కంబోడియా, ఇథియోపియా, ఇరాన్, ఇరాక్, ఐవరీకోస్ట్, మలగాస్కర్, మాలీ, నైజీరియా, నికరాగ్వా, టునీషియా, టాంగన్యీకా, జాంబియా, యుగోస్లావియాలు.

తీర్మానాన్ని రెండు రోజులక్రితం ఇథియోపియా ప్రతినిధి ప్రవేశపెట్టారు. ఈ సంఘం చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమైనట్లు ఆయన అన్నారు.

విస్కాన్సిన్ అల్లర్ల! అధ్యక్షుని ఉత్తర్వు

మిల్వాకీ, విస్కాన్సిన్, జూన్ 28: జాతీకపోలు చెలరేగుతున్న మిసిసిపీలో దౌర్జన్యకాండను అణచివేసేపర్యాగా పరికొంతమందిని నేనవలసిందిగా నిన్న అధ్యక్షుడు శ్రీ జాన్సన్ ఫెడరల్ దళాలను సన్నకు ఉత్తరువేశారు.

మిసిసిపీకి వెళ్లనున్న నలుగురు అమెరికా కేంద్ర గూఢచారిసంస్థ మాజీఅధిపతి శ్రీ అలెన్ డ్రెల్స్ సిఫార్సుపై అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధ్యక్షభవనం ప్రకటించింది.

మిల్వాకీనగరాన్ని నిజాయితీ సమావేశంలో మాట్లాడటానికి అధ్యక్షుడు నిన్న అక్కడకు వచ్చారు.

సింగపూర్: మలయా దేశాలకు రాకెట్లు

కౌలాలంపూర్, జూన్ 28: నేడు స్థానికంగా తయారుచేసిన రాకెట్లు (మిస్సయిలీలు) మొదటిసారిగా సింగపూర్, మలయాలకు తొలిసారి లభించగలవని రాయల్ సెమారబంగ (ఆర్. ఎ. ఎఫ్.) ప్రతినిధి ఒకరు వెడిక్కడ [illegible] ప్రయోగాలు చేస్తుందని ఆయన చెప్పారు.

ప్రయోగాలు పూర్తయ్యాక ఈ రకపు రాకెట్లలో కొన్నిటిని మలయాలో ఆర్. ఎ. ఎఫ్. కలిగి రాయల్ ఆస్ట్రేలియన్ సామానుల స్థావరానికి పంపుతారు.

బస్తర్‌లో 10 అడుగుల పెద్దపులి వధ

లోపాల్, జూన్, 28: మధ్యప్రదేశ్‌లోని బస్తర్ జిల్లా మన్పూర్ ప్రాంతవాసులను హడలగొట్టి చేస్తున్న ఒక పెద్దపులిని అమెరికన్ షికారుగాడు శ్రీ జె. ఆర్. టేకర్ వధించగలిగారు. దీని పొడవు 10 అ. 2 అం. ఇది వరకే [illegible] 1961 లో పట్టినప్పుడు [illegible] పెద్దపులులకు దంపారు. (నా ఫెన్)

ఏడాదిలోగా గోదావరిపై వంతెన నిర్మాణం పూర్తి

కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆశాభావం: మహానదిపై వంతెన ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

భువనేశ్వర్, జూన్ 28: గోదావరిపై వంతెన నిర్మాణము మరొక సంవత్సరంలోగా పూర్తవుతుందని ఆశిస్తున్నాను. అని కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటిఉదయం కటక్ వద్ద మహానదిపై నిర్మించిన వంతెనకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

మహానదిపై నిర్మించిన యీ వంతెన, దేశంలో యింతవరకు నిర్మించబడిన వంతెనలకంటే పొడవైనది. కలకత్తా-మద్రాసు జాతీయ రహదారిలో ముఖ్యమైనది. దీని పొడవు 7392 అడుగులు, దాదాపు 1½ మైలు.

శ్రీ సంజీవరెడ్డి తను ప్రసంగములో యింకా ఇలా అన్నారు: "మహానదికంటే గోదావరి పది వెడల్పు ఎక్కువ. గోదావరిపై వంతెన నిర్మాణము ఒక సంవత్సరములోగా పూర్తవుతుందని ఆశిస్తున్నాను. కంకణం కట్టుకుని పనిచేయండి. ఇక్కడ బడిపిల్లలు చిన్నకంపెనీలను నడుపుతారు, వారు వాటికి పెట్టుబడిని సేరిస్తారు, అధికారులను ఎన్నుకుంటారు, సరుకులను తయారుచేసి అమ్ముతారు.

వారానికి రెండుసార్లు ఈ భావి వ్యాపారులు వ్యాపార, పరిశ్రమరంగాలకు చెందిన పెద్దతరహాలను కలుసుకుని వారి సలహాలు తీసుకుంటారు. అప్పటి "యంగ్ ఎంటర్ ప్రైజెస్ కేంద్రం"లో వారు సంవత్సరాన్ను కలుసుకుంటారు, స్వయంగా చేసి చూపే సిద్ధాంతి వ్యాపారాన్ని తెలుసుకోవటానికి, సరకులు అమ్మకం ముఖ్యగు విషయాలపై స్వంతా నిర్ణయాలు తీసుకోవటానికి ఈ చర్య యువజనులకు సహాయకారిగా ఉంటుంది. అయితే వారిని లాభాలు తీసుకోనివ్వరు. లాభంవస్తే దానిని యంగ్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్‌కు చెల్లించాలి. ఈకంపెనీ అడబ్బునువిద్యాసంస్థకాలకు ఉపయోగిస్తుంది. (నా ఫెన్)

ఉస్మానియా యం. ఎ. యం. ఎస్‌సి. ఫైనల్ పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, జూన్ 26: ఉస్మానియా విశ్వవిద్యాలయం 1964మార్చిలో నిర్వహించిన యం.ఎ (ఫైనల్) ఎకనమిక్సు, హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, స్టాటిస్టిక్సులో యం.ఎ. ఫైనల్, యం.ఎస్‌సి ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి వివరాలు:—

యం.ఎ. (ఫైనల్) ఎకనమిక్సు :—

రెండవతరగతి: 533 534 536 537 540 542 547 549 551 టు 554 559 561.

మూడవతరగతి: 532 535 539 543 545 546 548 550 555 557 558 564.

యం.ఎ (ఫైనల్) హిస్టరీ:—

రెండవ తరగతి: 619 620 627 632 637 639 641.

మూడవ తరగతి: 622 టు 626 628 ఆర్‌పిటి 631 633 టు 636 638 640 642 643.

యం.ఎ. (ఫైనల్) పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్:—

మొదటి తరగతి: 741 వి. మదనమోహన్ రెడ్డి 779 జి. ముకుందం.

రెండవతరగతి: 735 టు 739 743 744 746 టు 749 751 753 755 756 760 761 763 765 768 769 772 778 785 786.

మూడవ తరగతి: 733 740 742 745 750 752 757 759 762 764 766 767 770 771 773 టు 777 784.

యం.ఎ ఫైనల్ స్టాటిస్టిక్సు :—

మొదటి తరగతి: 803 శ్రీ హరి.యం.

రెండవ తరగతి: 796 798 799

మూడవ తరగతి: 797 801 802 804 807

యం.ఎస్‌సి (ఫైనల్) స్టాటిస్టిక్సు :—

మొదటి తరగతి: 314 గోపాలకృష్ణమూర్తి యం.

రెండవ తరగతి: 317 318.

మూడవ తరగతి: 315 316 319.

ఆర్. కె. నెహ్రూ

న్యూఢిల్లీ, జూన్ 28: శ్రీ ఆర్. కె. నెహ్రూను అలాహాబాదు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునిగా నియమించవలసి నని తెలుస్తున్నది. విదేశాంగ కార్యాలయం నుండి పదవీ విరమణ చేసినవెంటనుండి ఆయన విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖలో ప్రత్యేక డ్యూటీ ఆఫీసర్‌గా ఉన్నారు. ఈ హోదాలో ఆయన జెనీవా నిరాయుధీకరణ సభ, అంతర్జాతీయ వ్యాపార సభలకు హాజరై న అధికార ప్రతినిధివర్గాలకు నాయకత్వం వహించారు. (ఎ. పి. పి.)

పటిష్ఠమైన ఏర్పాట్లు

అభినందన తీర్మానంపై పరిషత్‌లో చర్చ

హైదరాబాద్, జూన్ 28: ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్ నిన్న పాయింట్ ఆఫ్ ఆర్డర్ ప్రసంగానికి అభినందనతెలిపే తీర్మానముపై చర్చ ప్రారంభించింది.

ధన్యవాద తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ యం. ఆనందం రాష్ట్రం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలుగూర్చి ప్రస్తావించారు

"ధరలు పెరుగుటకు ద్రవ్యోల్బణము ప్రధానకారణము. సాధ్యమైనంతవరకు దీనిని తగ్గించాలి. ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించే మార్గాలను అర్థిక ఉపసంఘం చూడాలి. ఆహార వ్యాపారము పూర్తిగా ప్రభుత్వం గంలో వుండాలి. గ్రామాల్లో సహకార సంఘాలను, ప్రభుత్వరంగములో బియ్యంమిల్లులను నిర్మాణం చేయాలి. ఆహారధాన్యాల పంపిణీ ప్రవేటురంగములో వుండకూడదు. ఆహారధాన్యాల పంపిణీకి ప్రభుత్వము పట్టిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేయాలి" అని శ్రీ ఆనందం చెప్పారు. విజయవాడలో అగ్నిప్రమాదాలుగూర్చి ప్రస్తావించి సవారణ నివేదికను ప్రకటించాలని, కమ్యూనిస్టు చర్యలను అరికట్టాలని అన్నారు. రాష్ట్రంలో కొన్ని పాఠశాలలు ప్రారంభించిన సిరాలాలు తీసుకునే పద్ధతిని అయనతీవ్రంగా విమర్శించారు. జిల్లాపరిషత్‌లు, పంచాయతీ సమితుల లెక్కల ఆడిట్‌ను అకౌంటెంటు జనరలుకు అప్పగించాలని సూచించారు.

శ్రీ అబూయూసఫ్ తీర్మానమును బలపరిచారు. మునిసిపలు ఎన్నికల సందర్భమున జనసంఘం, మజ్లిస్‌నాయకులు మతభావాలను రెచ్చగొట్టుతూ చేసిన ప్రసంగాలను గమనించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్ గవర్నరు ప్రసంగములో తటస్థధోరణము, సోషలిజంప్రసక్తి లేకపోవడము పెద్దలోపమని అన్నారు.

"ఆహారధాన్య ధరలసమస్య తక్షణ సమస్యయింది. అయినా గవర్నరు ఎక్కువగా ఆ విషయమై మాట్లాడలేదు. ఎంత కృషిచేసినా ధరలు తగ్గడములేదు. సామాన్యుని బడ్జెట్ తల్లడిల్లు అయిపోయింది" ఆహారధాన్యములు చోకువర్తకమును జాతీయంచేయాలి అని శ్రీ మక్దూం చెప్పారు. హైదరాబాద్‌లో 100 కుటుంబాలకు ఒక చౌకదుకాణమును, గ్రామాల్లో నాలుగుగ్రామాలకు ఒక దుకాణమును ఏర్పాటుచేయాలని సూచించారు.

శ్రీ మక్దూంమొహియుద్దీన్ మాట్లాడుతూవుండగానే సభ సోమవారం సా. 4 గంటలకు వాయిదాపడింది.

నాగేశ్వరరావు మద్రాసుకు రాక

మద్రాసు, జూన్ 29: అమెరికా, ఐరోపా, ఆసియా రాజ్యాలలో 14 వారాంతాలు పర్యటించి స్వదేశ్ సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గతరాత్రి మద్రాసుకు తిరిగి వచ్చారు. జూన్ 14 నుంచి సతీ సమేతంగా మలేషియాలో పర్యటించి, సింగపూర్‌నుంచి నిన్న బయలుదేరి మద్రాసువచ్చారు.

శ్రీలు తులు పి. పుల్లయ్య, డి. మధుసూదనరావు, వీ. వి. సుబ్బారావు, డి. ఎల్. నారాయణ, అడుర్తి సుబ్బారావు, ప్రత్యగాత్మ, ఏ. కె. శేఖర్, నాగయ్య, గుమ్మడి, కాంతారావు, రాజశ్రీ, సావిత్రి, జానకి, కృష్ణకుమారి, జయంతి, ఎస్. రాజేశ్వరరావు, పి. బి. శ్రీనివాస్, సుశీల, శ్రీనివాసరావు మొదలైనవారు నాగేశ్వరరావును, ఆయన సతీమణి అన్నపూర్ణను పుష్పమాలాలంకృతులను చేశారు.

శ్రీ నాగేశ్వరరావు మద్రాసులో రెండు మూడు రోజులుండి హైదరాబాద్ వెడతారు.

ముఖ్యమంత్రికి శ్రీ తెన్నేటి లేఖ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 27: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర దేవస్థానం పునరుద్ధరణ సంఘం తన కార్యకలాపాలను తక్షణం కట్టిపెట్టవలసిందిగా, పాత ప్రమాణాల ప్రకారం గుడిని పునర్నిర్మాణం చేయవలసిందిగా అదేశయివ్వాలని కోరుతూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి లేఖ వ్రాశారు.

శ్రీ తెన్నేటి స్వయంగా భద్రాచలం వెళ్లి అచ్చట పరిస్థితిని పరిశీలించి వచ్చారు.

ఆగమ శాస్త్రాలను పాటించకుండా గుడిని ధ్వంసం చేయటం జరిగిందని, ప్రమాణాలను మార్చివేస్తున్నారని ఆయన లేఖలో తెలియచేశారు.

శ్రీ శంభుప్రసాద్

మద్రాసు, జూన్ 29: ఆంధ్రపత్రిక సంపాదకులు రాష్ట్ర శాసనసమితి సభ్యులు శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారు నేడు విమానంలో హైదరాబాద్‌నుంచి ఇక్కడికి తిరిగి వచ్చారు.

పంజాబ్ కొత్తనాయకునిగా కామరాజ్ నిర్ణయించే ఏర్పాటు

లెజిస్లేచర్ పార్టీ ఏకగ్రీవ నిర్ణయం: నేడే ఎన్నిక

చండీఘడ్, జూన్ 28: పంజాబ్ లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ కొత్త నాయకుని ఎన్నిక బాధ్యతను అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్‌కు, భారతప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి పదలివేస్తూ నేడిక్కడ జరిగినపార్టీ ఇష్టాగోష్ఠి సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

నాయకునిగా అధికులకు ఆమోదయోగ్యుడైన వ్యక్తిని కనుగొనేందుకై కాంగ్రెస్ అధిష్ఠానవర్గం పంపిన శ్రీ స్వరణ్ సింగ్ సైనమావేశాన్ని నిర్వాహకుచేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు, భారతప్రధాని ఎటువంటి నిర్ణయంచేసినా దానిని తుచ తప్పకుండా సల్లక్ష్యంతో పాటించగలమని, వారెన్నుకొనే వ్యక్తిని హృదయపూర్వకంగా బలపరచగలమన్నారు.

ఈ సమావేశం నిర్ణయం ప్రకారంగా కాంగ్రెస్ అధిష్ఠానవర్గం చెయ్యగల నిర్ణయం ప్రాతిపదికగా నాయకుని ఎన్నుకొనడంనిమిత్తం పంజాబ్‌కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశం చండీఘడ్‌లో జూన్ 30 వ తేదీ సాయంకాలం మూడుగంటలకు జరపడానికి కేంద్రమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిర్ణయించారు. కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ప్రతినిధి ఒకరు అనధికార హోదాలో పాల్గొనవలసి వచ్చారు.

అధిష్ఠానవర్గం నిర్ణయం అనతికాలంలోనే వెల్లడికాగలదని శ్రీ స్వరణ్ సింగ్ తెలియజేశారు.

నేటి సమావేశానికి 103 మంది సభ్యులు హాజరైనారు.

కొత్త ప్రభుత్వం

ఒక విలేఖరి ప్రశ్నకు శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ జూలై మొదటివారంలోనే పంజాబ్ నూతన మంత్రివర్గం ఏర్పడగలదని ఆశిస్తున్నట్లు వెల్లడించారు.

కైరాన్‌వర్గంకాని, పరేవర్గంకాని వ్యక్తులు కాని తనకు విజ్ఞాపనపత్రాలు యిచ్చివుండలేదని ఆయన సూచనగా చెప్పారు.

ముగ్గురు నలుగురు సభ్యులు తప్పిస్తే, శిక్షిత అందరు, నాయకుని ఎన్నికలో కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తనకు తోడ్పడవలెనే ఆకాంక్షను వ్యక్తం చేశారన్నారు.

